

# చిరునవ్వుల వరమిస్తావా

- అరవీటి సుందర రామరాజు

"కౌసల్యా సుప్రజారామా పూర్వా సంధ్యా ప్రవర్తతే...

ఉత్తిష్ఠ నరశార్దూలాం కర్తవ్యం దైవమాహ్నికమ్"

వీనులవిందుగా వినిపిస్తోంది. కలియుగ దైవమైన శ్రీ వేంకటేశ్వరస్వామి మేలుకొలుపు.

కనులు మూసుకుని తన్మయత్వంతో వింటూ తల తుడుచుకుంటోంది సునీత.

ఉదయాన్నే తలస్నానం చేసి, అలా సుప్రభాతం వినడం, ఆ అమ్మాయికి అలవాటు.

"నీతా... నీతా... నీతా...." అని అరుస్తూ వేగంగా పరుగెత్తుకుంటూ వచ్చింది మాలతి. ఆమె ముఖంలో కంగారు, భయం, బాధ, వర్ణనాతీతంగా కనిపిస్తోంది. కళ్ళు ఎర్రగా వాచిపోయి ఉన్నాయి. కళ్ళక్రింద కన్నీటి చారలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. వళ్ళంతా చెమటతో ముద్దయిపోయి వుంది. పరుగెత్తుకుని వచ్చిన అలసటతో నోట్లోంచి మాట కూడా రాకుండా రొప్పుతూ అక్కడే వున్న కుర్చీలో కూలబడింది.

మాలతి పరిస్థితిని గమనించిన సునీత వెళ్ళి ఒక గ్లాసు మంచినీళ్ళు తెచ్చి మాలతికి ఇచ్చింది. ఆమె ఏమీ మాట్లాడకుండా నీళ్ళు త్రాగి అక్కడున్న టీపాయి పైన ఖాళీగ్లాసు నుంచింది.

ఆమె ఎందుకు అలా కంగారుగా పరుగెత్తుకుని వచ్చిందో చెపుతుందేమోనని సునీత ఎదురుచూస్తోంది. కానీ ఆమె చేతుల్లో ముఖం దాచుకుని వెక్కి వెక్కి ఏడుస్తోంది. సునీతకేమీ అర్థం కాలేదు. జరిగింది ఏమైతేనేం, తన ప్రాణ స్నేహితురాలు అలా ఏడుస్తుంటే సునీత తట్టుకోలేకపోతోంది. ఆమెను అక్కున చేర్చుకుని తల నిమురుతూ ఓదార్పుగా "మాలతీ ఎందుకే అలా ఏడుస్తున్నావ్? ఏం జరిగిందో చెప్పు. ఏమీ చెప్పకుండా నువ్వలా ఏడుస్తుంటే నాకు భయంగా వుంది. ప్లీజ్ ఏం జరిగిందో చెప్పు".

ఇలా సముదాయించేకొద్దీ ఆ అమ్మాయి దుఃఖం రెట్టింపు అయిందే కానీ సమాధానం మాత్రం ఇవ్వడంలేదు.

సునీతకు కూడా కళ్ళనీళ్ళు తిరుగుతున్నాయి. కానీ తను ఏడిస్తే మాలతి బాధ ఇంకా తీవ్రమవుతుందని పళ్ళ బిగువున కన్నీటిని క్రిందకు జారకుండా కనుకొలుకుల్లో ఆపి వుంచి ఆమెను ఓదారుస్తోంది.

చాలాసేపటి వరకు తనలో తను కుములుతూ ఏడుస్తూనే వుంది. సునీత ఆమెను డిస్టర్బ్ చేయకుండా అలాగే అక్కున చేర్చుకుని

వెక్కి ఏడుస్తూ కూర్చుంది.

"నీకు నేనున్నాను అనే నమ్మకాన్ని, ధైర్యాన్ని ఇంతకన్నా గొప్పగా చెప్పడానికి భాష సరిపోదు".

ఏం జరిగిందో దాని ఫలితమేమిటో తెలిశాక కలిగే బాధ వేరు. ఏం జరిగిందో దాని తీవ్రత ఏమిటో తెలియకుండా అత్యంత బాధాకరమైన విషయం జరగరాని ఘోరమేదో జరిగింది అని అర్థమై అది ఏమిటో తెలియకపోతే అది తెలుసుకునే వరకు ఆ మనిషి పడే బాధ నరకం. అది అనుభవించే వారికే అర్థమవుతుంది. ప్రస్తుతం ఆ స్థితిలో వుంది సునీత.

చాలాసేపటికి తేరుకున్న మాలతి ఏం మాట్లాడకుండా సునీత చేతికి ఒక కవరిచ్చి ఇంకో గ్లాసు మంచినీళ్ళు త్రాగి వచ్చి సునీత ఒడిలో తలపెట్టి ఆమె నడుము చుట్టూ చేయి బిగించి పడుకుని కళ్ళు మూసుకుంది. భయపడిన చిన్నపాప తల్లి ఒడిలో తలదాచుకున్నట్లు అనిపిస్తే ఆమెను ఇంకాస్త దగ్గరకు తీసుకుంది.

మాలతి ఇచ్చిన కవరు చూస్తుంటే సునీతకు భయంగా వుంది. చేతులు వణుకుతున్నాయి. ఆత్రుతగా, భయం భయంగా అందులోని కాగితాలను బయటకు లాగింది.

ఆ చేతిరాత చూస్తుంటే అది తనకు బాగా పరిచయమున్న రాత లాగానే అనిపిస్తుంటే కళ్ళ నిండా క్రమ్మిన నీళ్ళు తుడుచుకుని, వణికే చేతులతో ఉత్తరాన్ని తెరిచింది. ప్రియనేస్తం సునీతకు అనే అక్షరాలు చూస్తేనే ఆమె గుండె ఒక్కసారిగా ఆగిపోయింది. ఆ ఆగిన గుండె అక్షరాల వెంట పరుగెడుతోంది.

ప్రియనేస్తం సునీతకు

నా ఈ సంబోధన నీకు కోపం తెప్పిస్తుందని తెలుసు.

నేను దేన్ని ఔనని అంటే దాన్ని కాదని అనడం, దేన్ని కాదని అంటే దాన్ని ఔనని అనడమూ చేసి ఇంతకాలమూ నాతో నిరంతరమూ విభేదించిన ఈ ఇడియట్ ఏమిటి ఈ రోజు విచిత్రంగా నన్ను ప్రియనేస్తం అని పిలవడం అని ఆశ్చర్యపోతున్నావా?

నీకు గుర్తుందా నీతా! మన తొలి పరిచయం. బహుశా నీవు మరచి వుండవచ్చు. ఎందుకంటే నీకు అది చాలా మామూలు విషయం.

"నిన్ను నువ్వు మరచి నువ్వు నీ శరీరాన్ని వదిలి వెలుపలికి వచ్చి నిన్ను నువ్వే ప్రేక్షకురాలిగా చూసుకున్న స్థితిని నువ్వెప్పుడైనా అనుభవించావా?

ఆ ఆనందాన్ని వర్ణించనలవి కాదు. అందుకోసం ప్రయత్నించడం కూడా మూర్ఖత్వమే. ఈ స్థితినే మన యోగులు సమాధి స్థితి అనీ, నిన్ను నువ్వు తెలుసుకోవడం అనీ ఇలా ఏదేదో చెబుతారు. నాకైతే అందుకు సంబంధించిన విజ్ఞానం లేదు.

ఎంతో కాలం యోగసాధన, ధ్యానం చేస్తేకానీ కలుగని స్థితి నాకు నిన్ను చూసిన మొదటి క్షణంలోనే నాకా అనుభవం కలిగిందని వీళ్ళకు చెపితే నన్ను పిచ్చివాడని రాళ్ళతో కొట్టి చంపుతారనుకుంటాను.

ఎవరు నమ్మినా నమ్మకపోయినా నాకు కలిగిన ఆ అందమైన అనుభూతి సాక్షిగా ఇది నిజంగా నిజం సునీతా.

దీన్ని ప్రేమ అంటారో, లేక ఆకర్షణ అంటారో, ఇంకా కర్కశంగా 'పిచ్చి' అని హేళన చేస్తారో నాకు తెలీదు.. నాకు నువ్వు కావాలి, నీ సన్నిధిలో గడపాలి. నిన్ను నా కళ్ళ నిండుగా చూసుకుంటా. దేవుడు నాకిచ్చిన ఈ కళ్ళకు సార్థకత చేకూర్చాలి. నా ఈ జన్మను ధన్యం చేసుకోవాలి.

ఇదంతా మూర్ఖత్వం అని ఎవరైనా అంటే దానికి నేనేమీ సిగ్గుపడను, బాధపడను. ఈ మూర్ఖత్వాన్ని నాలో ఇంకా ఇంకో నిలువెల్లా నింపమని నన్ను హేళన చేసినవారినే బ్రతిమలాడతాను. నాకు ఈ మూర్ఖత్వంలోనే ఆనందం ఉన్నప్పుడు దాన్ని నేనెందుకు వదులుకోవాలి. ఈ ప్రపంచంలో ప్రతి ఒక్కరూ బ్రతికేది ఆనందం కోసమే కదా. కాదంటే ఒక్కొక్కరు ఒక్కోదానిలో ఆనందం పొందుతూ వుండవచ్చు.

చూడు సునీతా! నన్ను చూసి నవ్వుకునేవాళ్ళందరూ నిజంగా పిచ్చివాళ్ళు. వాళ్ళకు నా అంత అదృష్టం కలుగక ఈర్ష్యతో ఆ విధంగా హేళన చేస్తున్నారు.


నిన్ను చూసే క్షణం వరకు నేనూ వారిలాగే అనుకునేవాడిని. తొలిచూపు, ఆకర్షణ, ప్రేమ, అంతా అంతా ఒట్టి ట్రాష్ అని నా నమ్మకం.

కానీ నిన్ను చూశాక నా నమ్మకాలన్నీ దూదిపింజల్లా తేలిపోయాయి. వీళ్ళూ అంతే.

## గృహిణులకు చిట్కాలు

- గోరింటాకు ఎర్రగా పండకపోతే, రుబ్బేటప్పుడు కొంచెం కిరసనాయిల్ వేసి రుబ్బి పెట్టుకుని చూడండి.
- కత్తిపీట పదును కావాలంటే తరచూ ఉప్పును రాస్తూ వుండాలి.
- చదువుకునే టైంలో పిల్లలకు నిద్రొస్తుంది, అలాంటప్పుడు ఓ లవంగం నోట్లో పెట్టి చప్పరించమనండి. నిద్ర ఇట్టే ఎగిరిపోతుంది.
- సిలిండర్ ఎప్పుడూ నిటారుగా నిలబెట్టే వుంచాలి, పడుకోబెట్టడంగానీ, వాల్చి, ఏటవాలుగా ఉంచటంగానీ చెయ్యకూడదు.
- బియ్యం ఉడుకుతుండగా, అందులో రెండు మూడు చుక్కల నిమ్మరసం పిండితే ఆ అన్నం తెల్లగా మల్లెపూవులా ఉంటుంది.
- కోడిగ్రుడ్డు సొనలో మైదాపిండి కలిపి గిలకొట్టి ఆమ్లెట్ వేస్తే ఆ ఆమ్లెట్ పెద్దదిగా, దళసరిగా, రుచిగా వుంటుంది.
- మిరపకాయలతో పని ఉన్నప్పుడు చేతికి నూనె రాసుకుంటే, తరువాత చేతులు మండవు.
- బియ్యం డబ్బాలో 15, 20 వెల్లుల్లి పాయలను చితగ్గొట్టి పడేసి వుంచితే అవి పురుగులు పట్టకుండా వుంటాయి.
- ఉలెన్ బట్టలను ఉతికేటప్పుడు ముందుగా నీళ్ళలో ఓ చెంచాడు గ్లిజరిన్ కలిపితే అవి షింక్ అవకుండా వుంటాయి.
- కాగిన పాలమీద చిల్లుల పళ్ళెం లేదా జల్లెడ లాంటిది మూతపెడితే మీగడ ఎక్కువగా పేరుకుంటుంది.

**- అనంత ప్రభాకర్ దత్తు**



వీళ్ళకు దేవుడు నాలాంటి అదృష్టమే కలుగజేస్తే అంతటి మహద్భాగ్యమే వాళ్ళ జీవితాలకు రాసిపెట్టి వుంటే, ఆ ఆనందానుభూతిలో వాళ్ళు మునకలేసినపుడు అప్పుడు అర్థమవుతుంది నా పరిస్థితి ఏమిటో. అంతవరకూ వాళ్ళకు ఎంత చెప్పినా అర్థం కాదు నాకు లాగా.

సునీతా....! నీ ప్రతి అభిప్రాయంతో నేను విభేదించాను, వాదించాను. మన ఇద్దరి మధ్య వాదనల్లో గంటలు నిముషాల్లా, రోజులు గంటల్లా గడిచిపోయేవి. మనమిద్దరం ఏదో ఒక టాపిక్‌పైన వాదనకు దిగంగానే మన చుట్టూ వున్న స్నేహితులంతా "ఇది ఇప్పటితో పూర్తవదు" అంటూ వెళ్ళిపోయేవారు. చివరకు నా చెల్లెలు మాలతి కూడా మన ఇద్దరినీ వదిలి వెళ్ళిపోయేది.

ఇదే... ఇదే ... నీతా నేను కోరుకునేది. ఎవ్వరూ లేకుండా నువ్వూ నేనూ ఒంటరిగా గడపడం కోసమే నేను నీతో వాదనకు దిగేవాడిని. ఏదో ఒక విధంగా నీ అభిప్రాయానికి

## లక్కీ గర్ల్!

ఓవైపు బిపాసాబసు జాన్ అబ్రహామ్‌తో జోరుగా రొమాన్స్ సాగిస్తున్నా, డినోమోరియా మాత్రం నువ్వే నా ప్రాణం అంటూ బిపాసా కోసం పరితపించిపోతున్నాడు. ఆరు పెద్ద బ్యానర్స్‌లో హీరోగా బుక్ అయిన డినో కేవలం బిపాసా పక్కన ఉండటం కోసం సంజయ్‌సూరీ హీరోగా నటిస్తున్న చిత్రంలో ఓ చిన్న రోల్‌లో కూడా నటించడానికి ఒప్పుకున్నాడు. బిపాసా కోసం ఎంతటి చిన్న రోల్ అయినా సరే చేస్తాను అంటూ తన ప్రేమను బహిరంగంగా వ్యక్తపరుస్తున్నాడు. ఎంతైనా బిపాసాబసు లక్కీ గర్ల్. ఇద్దరు ప్రముఖ హీరోల మనసుదోచుకోవడం సామాన్య విషయమా! అదీ పెళ్ళికాని హీరోలు.

అడ్డు చెప్పేవాడ్ని. దాన్ని ఖండించడం కోసం నీకున్న అపారమైన విజ్ఞానాన్నంతా రంగరించి శోధించి దాని గురించి విపులంగా అర్థవంతంగా వివరించేదానివి.

అంతవరకూ నీ పెదవుల ఎరుపును, నీ భావాల వేగాన్ని అందుకోవడం కోసం చేపపిల్లల్లాగా కదిలే నీ కళ్ళను, నువ్వు తల ఆడించినపుడల్లా నీ చెవుల్లో ఊగిసలాడే జూకాలను, నీ ముక్కెరపైన పడి పరావర్తనం చెందే వెలుగు రేఖను చూస్తూ ఆ క్షణాలను నా ఆనందపు ఖాతాలో జమ వేసుకుంటూ కన్నార్పకుండా నిన్ను చూస్తూ కూర్చునేవాడ్ని.


## స్టంట్ క్వీన్


అమీషాపటేల్ ఇటీవల ఢిల్లీలో ఓ ప్రెస్ మీటింగ్‌లో ఓ అద్భుతాన్ని ప్రదర్శించింది. అదేమిటంటే, అక్కడ ఓ ఏడు అడుగుల ఎత్తున్న స్టేజ్‌ను ఏర్పాటు చేశారు. దాని పైకి మామూలుగా ఎక్కడానికి వీలుకాక క్రేన్ సహాయంతో స్టేజ్‌ను ఎక్కాల్సి వచ్చింది. అలా ఎక్కడానికి సిద్ధమైన అమీషాపటేల్ క్రేన్‌లో కూర్చొని స్టేజ్ కొంచెం దగ్గరగా ఉన్నప్పుడే క్రిందకి దూకేసింది. దీనితో అక్కడున్న వారంతా అమీషాను 'స్టంట్ క్వీన్' అంటూ ఆకాశానికి ఎత్తేసి చప్పట్లతో తమ అభినందనలు తెలియచేసారు. ఛాన్స్ దొరికితే సన్నీడియోల్ లాగా అమీషాపటేల్ కూడా యాక్షన్ సీన్స్‌ను అవలీలగా చెయ్యగలదని ఆ సమావేశానికి విచ్చేసిన వారందరూ అనుకున్నారు.

ఇదేమీ పట్టని నువ్వు నీ అసైన్‌మెంట్ పూర్తవుతూనే 'అర్థమయిందా' అంటూ నా కళ్ళలోకి చూసేదానివి. అపుడు నాకు ఒక్కసారిగా గుండె గొంతులోకి వచ్చినట్లయ్యేది. ఇంకెక్కడ నువ్వు నా ముందు నుంచి వెళ్ళిపోతావో అని భయం వేసేది. మళ్ళీ ఇంకేదో ఒక మాట అడ్డు చెప్పటం, నువ్వు మళ్ళీ మొదలుపెట్టడం, ఒక్కోసారి అయితే విసుక్కుని లేచి వెళ్ళిపోయేదానివి. అపుడు నా పరిస్థితి ఏంటో తెలుసా? "కళ్ళల్లోంచి ప్రాణం పోయింది అంటారు. ఆ శవాన్ని ఎప్పుడైనా చూశావా?" అదెలా ఉంటుందంటే "కళ్ళు నిర్జీవంగా అలా తెరుచుకుని వుండిపోతాయి. ప్రాణం పోయిన ఆ కళ్ళల్లో ఎలాంటి భావమూ వుండదు. సరిగ్గా నా పరిస్థితీ అలాగే వుండేది.

నువ్వు వెళుతూ నాపైన కోపంతో నీ క్రింది పెదవిని బలంగా కొరుక్కుంటూ వెళతావు. అక్కడే వున్న నా ప్రాణం విలవిలలాడుతూ నీతో కూడా వచ్చేస్తుంది. మళ్ళీ నువ్వు వచ్చి నా ముందు నీ పెదవి విప్పే వరకు నేను కళ్ళలోంచి ప్రాణంపోయిన శవాన్నే సునీతా..."

నీ ఆర్క్యుమెంట్ పూర్తయిన ప్రతిసారీ





## అభిమానవతి

విజయకు 20 సంవత్సరాలు. ఏడవ తరగతి వరకు చదువుకుంది. తండ్రి లేదు. మూడు సంవత్సరాల క్రితం చెలమారెడ్డిలో ట్రాక్టరు నడిపి జీవించే కొమురయ్యతో. వివాహం అయ్యింది.

పెళ్ళయి ఒక సంవత్సరం గడిచాక కొమురయ్య కౌసల్య అనే యువతిని తను పెళ్ళి కాకముందే ప్రేమించానని పెద్దల మాట కాదనలేక విజయను పెళ్ళి చేసుకున్నానని, అందువల్ల కౌసల్యని కూడా పెళ్ళి చేసుకుంటానని విజయతో చెప్పాడు. అంతే కాకుండా నేరుగా ఆమెని ఇంటికి తీసుకువచ్చాడు. విజయ భర్తతో గట్టిగా గొడవ పడింది. "నీకిష్టం వుంటే వుండు. లేకపోతే వెళ్ళిపో" అనటంతో ఆత్మాభిమానం కల విజయ భర్తని వదిలి తల్లి దగ్గరికి వచ్చేసింది. గర్భవతిగా వున్న విజయ తల్లికి భారం కాకుండా ఒక గాజుల షాపులో సేల్స్ గరల్‌గా చేరింది. అటు తర్వాత ఆసుపత్రిలో సిజేరియన్ ఆపరేషన్ ద్వారా ఒక మగబిడ్డని ప్రసవించింది.

ఆ సంగతి తెలుసుకున్న కొమురయ్య ఆసుపత్రికి వచ్చి కొడుకుని బలవంతంగా తీసుకుపోవటానికి ప్రయత్నించగా ప్రతిఘటించి ఆరు రోజుల పసికందుని ఎత్తుకొని ఇంకా ఆపరేషన్ కుట్లు విప్పకుండానే నేరుగా 'చేయూత' మహిళా ఐక్యవేదిక ఆఫీసుకి వచ్చింది. తనని మోసగించిన భర్తతో కాపురం చేయటం తనకి ఇష్టంలేదని, స్వతంత్రంగా కొడుకుని పెంచుకుంటాను, భర్త నుంచి రక్షణ కల్పించమని కోరింది.

కొమురయ్యని పిలిచి దౌర్జన్యంగా కొడుకుని ఎత్తుకెళ్ళాలని చూస్తే పోలీసు కేసు పెడతామని ఐక్యవేదిక హెచ్చరించింది. దాంతో అతను భయపడి వెనక్కి వెళ్ళిపోయాడు.

విజయ జీవనభృతి కోసం కోర్టులో దావా వేసింది.

పూర్వం విడాకులు అంటే స్త్రీలు భయపడేవారు. కాని సంకెళ్ళు బిగుసుకుంటున్న కొద్దీ త్రెంచుకోటానికి ప్రయత్నించటం సహజం. రోజురోజుకీ స్త్రీలపై మగవాడి దౌర్జన్యం ఎక్కువ అవుతోంది. అందుకే స్త్రీలు ఒంటరిగా ధైర్యంగా, ఆత్మగౌరవంగా బ్రతకటానికి నిశ్చయించుకుంటున్నారు. ఈ మార్పు మంచిదా కాదా అన్నది కాలమే నిర్ణయిస్తుంది. ఆడది అబల కాదు అన్న విషయం రూఢీ అవుతోంది. ❃

'అర్థమయిందా?' అని నువ్వడిగేదానివి. కానీ ఇప్పుడు నేను నిన్ను అడుగుతున్నాను. 'నా ఈ హృదయ నివేదన నీకు అర్థమయిందా?' అని.

నీకు అర్థం కాదు నీతా! అర్థం చేసుకునే హృదయమే నీకు వుండి వుంటే నాకు ఈ ఉత్తరం రాయాల్సిన అవసరమే కలిగేది కాదు. అయినా ఇప్పుడు నువ్వు అర్థం చేసుకుని చేయగలిగేదేమీ లేదులే నీతా!

చివరగా ఒక్క మాట "నువ్వు గాంధీ మహాత్ముడంటావు, నేను ఔనంటాను. మదర్ థెరిస్సా దేవత అంటావు. నేను నిజమేనంటాను. గాడ్సే, థాను, వీరప్పన్... వీళ్ళంతా చెడ్డవారని నువ్వంటావు. కరెక్టుగా చెప్పావని నేనంటాను. ఇక మనం మాట్లాడ్డానికేముందో నువ్వొకసారి ఆలోచించు.

అందుకే నీతా నేను ప్రతిసారీ నా మనసు చంపుకుని నీతో వాదించేవాడ్ని, విభేదించేవాడ్ని. కానీ ఈసారి మాత్రం నువ్వు నన్ను చావమన్నావు. నేను ఛస్తే నువ్వు ఆనందంగా జీవిస్తావని అన్నావు.

ప్రతిసారీ నీ అభిప్రాయంతో విభేదించే నేను ఈసారి నీ అభిప్రాయంతో ఏకీభవిస్తున్నాను. నీ ఆనందానికి ప్రపంచంలో ఏదీ అడ్డు కాకూడదు. అందుకోసం ఏమైనా చేయడానికి సిద్ధపడ్డమే కదా ప్రేమంటే....

నా మరణం నీకు ఆనందాన్నిస్తుందంటే నా జీవితానికి ఇంత కన్నా సార్థకత ఏముంది?"

నా చావుతో నీ సంతోషం ముడిపడి వుందని తెలిసే వరకూ చావడంలో కూడా ఇంత ఆనందముందని నాకు తెలీదు సునీతా...

కడుపులోకి వెళ్ళిన పురుగుల మందు పనిచేస్తున్నట్లుంది. ముక్కుల్లోంచి రక్తం చుక్కలు చుక్కలుగా క్రిందకు జారుతోంది. ఒక్కో బిందువులో నీ రూపం చాలా చిన్నగా కనిపించీ కనిపించకుండా కనిపిస్తోంది. కళ్ళు కూడా మసకలు కమ్ముతున్నాయి. ఛీ... ఛీ... ఈ కన్నీళ్ళూ ఇపుడే అడ్డు రావాలా?...

దేవుడా... ఒక్కసారిగా నా ఒంట్లోని రక్తమంతా బయటకు వచ్చేట్లు చేయి. ఆ మొత్తం రక్తంలోనైనా నా సునీత రూపు కాస్త పెద్దదిగా కనిపిస్తుందేమో... అలా సాధ్యం కాకపోతే, బొట్టు బొట్లుగా కారే ఈ రక్తాన్నయినా కాసేపు ఆపు భగవాన్....

ఎందుకంటే ఈ రక్తంతో అలుక్కుపోయిన అక్షరాలు చదవలేక విసుగుతో నా సునీత తన పెదవి కొరుక్కుంటుంది. అది నేను భరించలేను.

మరుజన్మకైనా కరుణిస్తావని ఈ క్షణం మరణిస్తున్నాను. ఒకవేళ నువ్వు నా చెల్లెలు మాలతి కోసం మొహమాటంగా చిరునవ్వుల వరమిచ్చినా, నేను దాన్ని అందుకోవడం కోసం చితి నుంచి రాలేని అశక్తుడ్ని. నన్ను క్షమించు....

సునీతా... నీ కనుకొలుకుల్లో నిలిచిన ఆ కన్నీటి చుక్కలను దయచేసి క్రిందకు జారనివ్వకు. నా ఒంట్లోని ప్రతి రక్తపుచుక్కను చివరకు నా ప్రాణాలను కూడా నీ కోసం ఆనందంగా అర్పిస్తున్నాను. కానీ నా కన్నీటిని చూసి తట్టుకోగల శక్తి నాకు లేదు.

ఇక సెలవా మిత్రమా...

ఇట్లు

నీ ప్రియ నేస్తం....

అక్షరాల వెంట పరుగెడుతున్న సునీత గుండె ఒక్కసారిగా ఆగి రక్తం స్రవిస్తోంది. కానీ ఆ రక్తం, ఆ గాయం బయటకు కనిపించవు. వాటిని, ఆమె నమ్ముకున్న ఆ ఏడుకొండల స్వామే మాన్పాలి..... ❃